



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 19 మార్చి 2025 5 పేజీలు

### అనాథ వృద్ధులను

# వృద్ధాశ్రమంలో చేర్పించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### - రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు ఉచిత వైద్య సేవలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధుల కోసం డిచ్పల్లి మండలం రాంపూర్‌లో వృద్ధాశ్రమం అందుబాటులోకి తేవ డం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అనాథ వృద్ధులను గమనిస్తే రాంపూర్‌లో నూత నంగా ప్రారంభించబడిన వృద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, అందుబాటులో ఉంటే ఆరోగ్య సంబంధిత ఫైల్, సంబంధిత గ్రామపంచాయతీ నుండి అనాధ వృద్ధులే అని ధ్రువీకరణ పత్రము, వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించే వారి పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్ తో దరఖాస్తు చేయ వచ్చని అన్నారు. వృద్ధాశ్రమంలో చేరే వారు 60 సంవత్సరాలు పైబడి, స్వస్థతతో ఉండి వారి పనులు (మిగతా 2లో)







### లే అవుట్లు,ప్లాట్ల అనుమతులకు సంబంధించిన శాఖ అధికారులకు

# నివేదికలు స్పష్టంగా అందించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

లే అవుట్లు, ప్లాట్ల అనుమతులకు సంబంధిత శాఖల అధికారుల నివేదికలు స్పష్టంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో తెలంగాణ బి -పాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే అవుట్లు, ప్లాట్ల అనుమతులకు ఆయా శాఖల అధికారుల నివేదికలను సమర్పించాలని అన్నారు. ఆయా లేఅవుట్లు సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికలు అందజే యాలని తెలిపారు. రెవిన్యూ, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, నీటిపారుదల, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, (మిగతా 2లో)



### ప్రమాదమని తెలిసినా

# పట్టించుకోరా.... సారు

**సూర్య వేల్పూర్:**

రోజుకు వందల సంఖ్యలో వాహనాల ప్రయాణం ఐదు గ్రామాలను అనుసంధానం చేసే రోడ్డు అది కానీ అధికారుల నిండు నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పోచంపల్లి దొనకల్ గ్రామాలను అనుసంధానం చేసే రోడ్డు నాలుగు చోట్ల పూర్తిగా



కోతకు గురైంది. అప్పటినుంచి ఇప్పటివరకు సంబం ధిత అధికారులు కానీ ప్రజల పక్షాన ఉన్న నాయ ౦కులు గానీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పోచంపల్లి గ్రామం మండల కేంద్రానికి దూరంగా ఉండటం వల్ల గ్రామాన్ని పట్టించుకోక పోవడం అధికారులకు పరిపాటిగా మారింది. కేవలం వర్షాలు కురిసిన సమయంలో కోత గురైన రోడ్లు ఏము న్నాయో తెలుసుకోవాలని అధికారులకు సూచిం చిన పిదప ఏదో మొక్కుబడిగా వచ్చి సమస్యను చూసి పోవడం తప్ప సమస్యను పూర్తి చేయడం అన్నది ఇంతవరకు జరగలేదు. ఆ రోడ్డున ప్రయాణం చేయాలంటే అందరూ భయభ్రాంతులకు గురవు తున్నారు. పోచంపల్లి ని అనుసంధానం చేస్తూ వన్నెల్ బి, బాల్కొండ, పడగల్, అంక్సాపూర్ గ్రామాల వాసు లు ఈ రోడ్డు ద్వారానే దొనకల్ ధర్మోరా శెట్పెల్లి రకు ప్రయాణం చేస్తారు. దీన్నిబట్టి ఈ రోడ్డు వెంబడి ఎంత మంది ప్రయాణం చేస్తారనేది మనం చెప్పకనే చెప్పుకోవచ్చు. మరి అధికారుల నిర్లక్ష్యం ఎందు కొరకు కానీ ప్రాణాలు పోయేంతవరకు పట్టించు కోరు అనేది ఇప్పుడు జగమెరిగిన వాస్తవం. పోనీ సంబంధిత ప్రజల పక్షాన ఉన్న రాజకీయ నాయకులైన (మిగతా 2లో)

### ఇందూర్ జిల్లా సమస్యలపై

# అసెంబ్లీలో గళం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అసెంబ్లీ సమావేశంలో ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ సూర్యనారాయణ జిల్లా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం నుండి దాదాపు 50,000 మంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దసరా, దీపావళి, సంక్రాతి పండుగల పేర్లు చెప్తూ కాలం గడుపుతుందని అన్నారు పేపర్ ప్రకటనలకు కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు
(మిగతా 2లో)



# కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్యకామారెడ్డిజిల్లాప్రతినిధి**

జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర పరిశీలించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అన్నిటి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేయడం జరిగింది అని ఈ యొక్క
(మిగతా 2లో)



# అనాథ వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించాలి

**(మొదటి పేజి తరువాయి)**
వారు చేసుకునే విధంగా ఉండాలన్నారు.
పై వివరములతో జిల్లా వృద్ధుల, శిశు సంక్షేమ అధికారి గారి కార్యాలయం లో గాని ,రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, ఖలీల్ వాడి లో లేదా రాంపూర్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ ను సంప్రదించి వృద్ధులను ఆశ్రమంలో చేర్పించవచ్చని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ (9849933300), రెడ్ క్రాస్ పి ఆర్ ఓ (8688887004),ఓల్డ్ ఏజ్ హోమ్ కో ఆర్డినేటర్ (9618844461) లను సంప్రదించవచ్చని వివరించారు. కాగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాదు శాఖ భవనంలో తలసీమియా వ్యాధి రక్త మార్పిడి కి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రక్త మార్పిడి చేయబడుతుందని, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఐదు సంవత్సరాల వయసు దాటిన తలసేమియా బాధితులు ఉచిత వైద్య సేవలు పొందేందుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. ఐదేళ్ల లోపు బాలలకు సంబంధించి వాళ్ళ పేరెంట్స్ రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒక రోజు ముందు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవాలనీ, ప్రస్తుతం మంగళ, గురు, శనివారాల్లో రక్త మార్పిడి ఉంటుందని సూచించారు. బాధితుల సంఖ్య పెరిగినప్పుడు ప్రతిరోజు ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు విరివిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**(మొదటి పేజి తరువాయి)**
కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారి ని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుంది అని తెలిపారు. వాహనాలుదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనదారులు తమ యొక్క వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ- చాలన్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను, మరణాల మరియు క్షతగాత్రుల సంఖ్యను తగ్గించే చర్యలలో భాగంగా మరియు గౌరవ ఉన్నత న్యాయస్తానముల, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జాతీయ రహదారి %చీ౧%-44, (బిక్కనూర్ నుంచి దగ్గి అటవీ ప్రాంతం- కామారెడ్డి జిల్లా పరిదిలో) స్పీడ్ లిమిట్ "80" చేయనైనది. వాహనదారులు ఎవరైనా తమ వాహనాలను పరిమితికి మించి వేగముగా నడిపినచో జరిమానాలు విధించడం జరుగుతుంది. ఇకపై ప్రతి వాహన దారులు కూడా స్వతహాగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ అదేవిధముగా పరిమితి వేగమును మించకుండా ప్రయాణం చేస్తూ సురక్షితముగ గమ్యములకు చేరే విదముగా ప్రయాణించగలరు. ఇలా చేసినచో తనతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చేసిన వారము అవుతాము అని ఆయన తెలియజేశారు.

# అంగన్వాడీలకు ప్రభుత్వం అండగా ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-అంగన్వాడీలకు పే స్కేల్ అమలు చేస్తూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి -మొబైల్ అంగన్వాడీలను రద్దు చేస్తూ**
**-ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలో కొనసాగించాలి -మహా ధర్నాలో అంగన్వాడీల డిమాండ్**

**సూర్య, ప్రతినిధి (కామారెడ్డి)**
అంగన్వాడీలకు పే స్కేల్ అమలు చేస్తూ కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.గత రెండు రోజులుగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాను కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముందర నిర్వహించారు. మంగళవారం అంగన్వాడీల డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని కలెక్టర్ సూపర్డెంట్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధాన చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహ రించుకోవాలన్నారు.రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతుందని ఈ కాలంలో ఐసిడిఎస్ సేవలు అనేక మన్ననలు పొందాయన్నారు.అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మినెంట్ చేయాలని అనేక సంస్థలు గుజరాత్ హైకోర్టు సుప్రీంకోర్టు తెలియజేశారని అన్నారు.ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలకు పోటీగా 3-6 సంవత్సరాలు పిల్లలతో పిఎంసి పథకం కింద ప్రీ ప్రైమరీ ఎలిమెంటరీ కేంద్రాలను 28 జిల్లాలో 56 కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఈ నిర్ణయం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరోటి కాదని



దుయ్యబట్టారు.రాష్ట్రంలో మొబైల్ అంగన్వాడి సేవలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తెచ్చి ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే అని మండిపడ్డారు. దీనివల్ల అంగన్వాడి కేంద్రాల్లో టీచర్, హెల్పర్ అందించే సేవలు ప్రజలకు దూరం అవుతాయని పేర్కొన్నారు.ఇవి లేకుండా కేవలం ప్రజలకు టిహెచ్ఆర్ ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పగానే చెప్తుంది అని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానా చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణ చేయాలని ఆలోచిస్తుందని ఇవన్నీ అమలు అయితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీన పడి మూతపడే ప్రమాదం ఉందని అన్నారు. పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకొని ఐసిడిఎస్ కొనసాగాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు నెరవేర్చాలని 26 వేల కనీస వేతనం ఇవ్వాలని కోరారు.ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలో సమానంగా ఒక పూట బడి మే నెలలో, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా అంగన్వాడీలకు ఇద్దరికీ సెలవులు ఒకేసారి నిర్ణయం చేయాలని అన్నారు.ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.పిఆర్సి అమలు చేస్తూ,పే స్కేల్ నిర్ణయించాలి అన్నారు.జీవో నెంబర్ 11 సవరించి అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని అన్నారు.అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని బిఎల్ఓ డ్యూటీ రద్దుచేసి ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చేయించకూడదని కారుణ్య నియమాకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మహా ధర్నా కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు చంద్రశేఖర్,వెంకట్ గౌడ్,శంకర్,జిల్లా అంగన్వాడీ లీడర్ కల్పన,చుక్క దేవకర్ణ,హసీనా బేగం,సునీత,జిల్లాలోని అంగనవాడి టీచర్లు, హెల్పర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య రెంజిల్**
మండలంలోని సాటాపూర్ గ్రామంలో రామాలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా గ్రామానికి చెందిన చినోళ్ల రాకేష్ విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు లచ్చువార్ నితిన్ తెలిపారు. మంగళవారం రామాలయ నిర్మాణం ఏర్పాటులో భాగంగా మరియు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సందర్భంగా వివిధ గ్రామాల లోని పెద్దలు, నాయకులకు, ప్రజాప్రతినిధులను కలిసి విరాళాలను సేకరించి, ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాకేష్ తనవంతు సహకారంగా ఆలయానికి కావాల్సనటువంటి వస్తు సామాగ్రిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి, ఆలయ కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## లేఅట్లు ప్లాట్ల అనుమతులకు సంబంధించిన శాఖ అధికారులకు నివేదికలు స్పష్టంగా అందించాలి

**(మొదటి పేజి తరువాయి)**
పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, డిటిసిపిఓ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ జిల్లా సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే

**(మొదటి పేజి తరువాయి)**
చేస్తూ ప్రకటనాలకే పరిమితం అవుతుందని అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో స్థలం లేని లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం తక్షణమే మొదటి విడుతలోనే వారికీ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే నాగారంలో 396 కలెక్టర్ బైపాస్ లో 252 డబుల్ బెడ్రూం ఇల్లులు కట్టి గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేశారని అవి ప్రస్తుతం శితిలావస్థలో ఉన్నాయని అన్నారు వాటి మరమ్మత్తులకై గతంలో ప్రభుత్వానికి వినతి చేసేటప్పుడు, ఈ ఇళ్ల మరమ్మతు పనులకు 1.25 కోట్లు మంజూరయ్యాయని ఆవి నామ మంత్రం పనులకే సరిపోతాయని పూర్తి స్థాయి లో పనులు అవ్వడానికి మరో 3 నుండి 4 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని వాటిని వెంటనే విధుల చేస్తే వచ్చే జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కల్లా అర్హులకు అందించలని డిమాండ్ చేసారు. యావత్ తెలంగాణ ఆడబిడ్డల ఆశలు ఆశలు గానే మిగిలిపోకుండా ఉండాలంటే తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పడి నుండి ప్రారంబిస్తారో ఎప్పుడు నూతన గృహాలకు శంకుస్థాపన చేస్తారో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉన్నా ఇళ్ల పంపిణి ఎప్పుడికల్లా చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. మంత్రి ఆవాస్ యోజన పథకం కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలనుకుంటుందా? లేక మొత్తం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందో స్పష్టం చేయాలన్నారు ఒకవేళ కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా కలుపుకొని ఇస్తే ప్రకటనల్లో మరియు పథకంలో ప్రధానమంత్రి ఫోటో కూడా పెట్టాలని డిమాండ్ చేసారు.

## ప్రమాదమని తెలిసినా పట్టించుకో రా.... సారు

**(మొదటి పేజి తరువాయి)**
పట్టించుకోని కోతకు గురైన రోడ్డు వెంబడి మొరంపోసినట్లయితే కనీసం రాకపోకలకైనా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మరి ఇంతగా పోచంపల్లి గ్రామం పై ఆసక్తి ఎందుకు ఉండదనేది ప్రశ్న అందరిని ఆశ్చర్యపర స్తుంది. వర్షాలు కురిసినప్పుడు అన్ని గ్రామాల యొక్క ధ్వంసమైన వివరాలను సేకరించి కనీస తాత్కాలిక మరమ్మత్తులైన గ్రామంలో చేశారు. మరి పోచంపల్లి గ్రామంలోనే ఎందుకు చేయలేదు అనేది అర్థం కాదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి కనీసం ఈ రోడ్డుపైన ఆధారపడ్డ వ్యవసాయ రైతులకు పోవడానికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జర దేకోన సార్... అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై సూర్య పత్రిక సంబంధిత శాఖ ఏఈ వివరణ కొరకు ఫోన్ చేయగా స్పందించలేదు.

## తాగుడికి బానిసై ఆత్మహత్య...

**సూర్య- నవీపేట్**
దర్యాప్తు చెందిన పుల్లింటి జ్యోతిష్ రావు (41) సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దర్యాప్తు చెందిన పుల్లింటి జ్యోతిష్ రావు సోమవారం రాత్రి మద్యానికి బానిసై మద్యం మత్తులో భార్య పిల్లలతో గొడవపడి ఇంట్లో నుంచి తరిమేసి గడియ పెట్టుకొని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## పురుగుల మందు సేవించి వృద్ధురాలు మృతి..

మండలంలో గల లింగాపూర్ గ్రామానికి చెందిన టేకు లక్ష్మి (62) మంగళవారం ఉదయం గుర్తుతెలియని పురుగుల మందు సేవించగా 108 అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. చిన్న కుమారుడు టేకు పోశెట్టి ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్కానిగ్ సెంటర్ తనఖీలు చేపట్టిన ప్రత్యేక టాస్క్ పోర్స్ బృందాలు

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

**సూర్య - మోపాల్**

నిజమాబాద్ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలోగత మూడు రోజులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తనిఖీలు చేపట్టింది. పీసీపీఎన్డీటీ ప్రత్యేక టాస్క్ పోర్స్ బృందలను రంగంలోకి దింపింది. డీఎంఎచ్ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అథారిటీ వద్ద నమోదు చేయించుకున్న స్కానింగ్ మిషన్లు ఉన్న అస్పత్రిల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. సబంధిత ధ్రువ పత్రాలు నిబంధనలు పాటించని అస్పత్రులకు నోటీసులు అందచేస్తున్నారు. స్కానింగ్ మిషిన్లను రిజిస్టర్ చేయించిన వైద్యులు మాత్రమే స్కానింగ్ చేయాలని డీఎంఎచ్ఓ రాజశ్రీ తెలిపారు.ప్రధానంగా రిఫరల్ స్లిప్ ఇచ్చిన తర్వాత స్కానింగ్ చేయాలని



ఆదేశించారు. స్కానింగ్ కోసం వచ్చే గర్భిణీల నుంచి ఫామ్ ఎఫ్ లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే వైద్యుల సంతకం, గర్భిణీ గుర్తింపు కార్డు ఉండాలి. ప్రతి రోజు స్కానింగ్ రిపోర్ట్ ఫారం ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తూ ప్రతి నెల రిపోర్ట్స్ ను సబ్మిట్ చేయాలసి ఉంటుంది. నిబంధనల ప్రకారం రికార్డులను మెయింటెన్ చేస్తూ రెండు సంవత్సరాల వరకు భద్రపరచాలి. కలెక్టర్ సూచనల మేరకు డీఎంఎచ్ ఓ రాజ శ్రీ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులు ప్రత్యేక టాస్క్ పోర్స్ బృందం తనిఖీలు చేపట్టింది. ఇందులో ఒక ప్రోగ్రామ్ ఆఫీసర్, డిప్యూటీ డీఎం ఎచ్ఓ, ఒక గైనకాలజిస్ట్, మహిళా రెవెన్యూ అధికారి, మహిళా పోలీస్ ఆఫీసర్, స ఖీ కన్సల్టెంట్,డేటా ఎంట్రీ ఆపరేటర్, వుంటారు. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రయివేట్ అస్పత్రులను స్కానింగ్ సెంట ర్లను పరిశీలించా రు. పలు చోట్ల లోపాలను గుర్తించి నివేదిక సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే పలు అస్పత్రి యజమాన్యలకు నోటీసులు జారీ చేసే అవకాశాలున్నాయి.

# ఆరో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ జిల్లా కేంద్రంలో కామారెడ్డి పట్టణం మున్సిపల్ దగ్గర మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు నిరసనలు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట రాములు మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం నిండు అసెంబ్లీ సభలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడ జరిగినటువంటి వర్గీకరణ నేను మొట్టమొదటిగా నేను చేస్తానని మాదిగలకు నేను ముందుండి ఉంటారని వర్గీకరణ చేసి తీరుతారని శమీ కమిషన్ శమీ అక్సర్ వేయడం జరిగింది.




మంత్రుల సబ్ కమిటీ వేయడం జరిగింది కానీ 15 లక్షలు ఉన్నటువంటి మాలలు 32 లక్షల నటువంటి మాదిగలు 9% ఇవ్వడం బాధాక రమని 11% రావాల్స వాటా మేమెంత మాకంత రావాల్సిన వాటర్ తగ్గించి న్యాయం చేయించే పనిలో ఉన్నాడని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ 3,. విడుదల చేయొద్దని డిమాండ్ చేస్తు న్నాం. అదేవిధంగా డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మందకృష్ణ మాదిగ కు వ్యతిరేకంగా కొంతమంది మాదిగనే వేసుకొని వ్యతిరేకంగా కార్యక్రమం చేస్తున్నారు. ఆయనకు తగిన సమయం బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తిగాడు లక్ష్మి, కొత్తూరు సాయిలు,ఆర్ భాగయ్య,రాజకీయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ లక్ష్మణ్ అంజయ్య, రాజు, గణేష్, శైలాష్ సత్తయ్య,,పద్మ రాజ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో మేకల సంత వేలంపాట

### మేకల సంత 61 లక్షల 31 వేలు..

### వారాంతపు సంత 14 లక్షల ఒక వేయి..

**సూర్య- నవీపేట్**



రాష్ట్రంలోనే అతిపెద్ద మేకల సంతగా పేరొందిన మండల కేంద్రంలో నిర్వహించే మేకల సంత 61 లక్షల 31 వేలు, వారాం తపు సంత 14 లక్షల ఒక వెయ్యి ధర పలికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు సృష్టించింది. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలాన్ని ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణ సమక్షంలో గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించగా 107 మంది వేలంలో పాల్గొనగా మండల కేంద్రానికి చెందిన రియాజ్ హైమద్ పోటాపోటీగా వేలంలో పాల్గొని మేకల సంతను దక్కించుకోగా, కూరగా యల సంత వేలంపాటలో 17 మంది పాల్గొనగా మండల కేంద్రా నికి చెందిన సతీష్ దక్కించుకున్నాడు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మేకల సంతకు 20 లక్షల 81 వేలు కూరగాయల సంతకు 9 లక్షల ఒక వెయ్యి రూపాయలు మొత్తం కలిపి దాదాపు 30 లక్షలు గ్రామపంచాయతీకి అదనంగా ఆదాయం సమకూరింది. సులబ్ కాంప్లెక్స్ కు కనీస మద్దతు ధర రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేశారు. అంతకుముందు వేలం పాటను యువకులు అడ్డుకోని అధికారులను నిలదీయడంతో రసభస గా మారింది. ఘటన స్థలానికి ఎస్సై వినయ్ కుమార్ తన సిబ్బందితో చేరుకు ని ఎలాంటి ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి వేలం సజావుగా పూర్తి కానిచ్చారు.

**లక్షలలో ఆదాయం చేకూరిన వసతులు కల్పించడం లేదు..**

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన మేకల సంత ద్వారా పంచాయతీ కార్యాలయానికి భారీగా ఆదాయం (75 లక్షల 32వేలు) చేకూరిన సరైన వసతులు కల్పించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యం గా వేసవికాలం సమీపించడంతో జీవాలకు నీరు లేక వ్యాపారులకు నీడ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికా రులు వ్యాపారులు గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరను చెల్లించే విధంగా సంతలో తనిఖీలు నిర్వహించి సరైన సౌకర్యాలు కల్పించకపోతే వ్యాపారు లకు మద్దతుగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్, కారోబార్ రమేష్, రవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న మాజీ చైర్మన్ గంజి సతీష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోనిరామారెడ్డి మండల కేంద్రంలో రామారెడ్డి ఇసనపల్లి ఉభయ గ్రామాల్లో కొలువైన దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయ పూజలో మంగళవారము మాజీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ గంజి సతీష్ గుప్తా టిఆర్ఎస్ రామారెడ్డి మండల యువజన అధ్యక్షులు గడ్డం రవీందర్ రెడ్డి కామారెడ్డి టౌన్ టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గోవు కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి ముక్కులు తీర్చుకొని ఆలయంలోని స్వామివారిని దర్శించుకున్న తర్వాత సంబంధిత దీవులను దర్శనం చేసుకొని కోనేరును కూడా తిలకించ డం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీ రాములు పేరు మార్పు

## - సీఎం, దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య - మోపాల్**



పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరు మార్పు వైశ్య జాతికే అవమా నమని ఇందూర్ ఆర్యవైశ్యులు ముక్త కంఠంతో నిరసన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీ రాములు పేరు మార్పు పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరు మార్పు పై ఇందూర్ లో బగ్గుమన్న ఆర్యవైశ్యులు మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనిధర్నా చౌక్ నుంచి ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నాచౌక్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసారు.. ఆర్య వైశు ్యల ముద్దుబిడ్డ అయిన పొట్టి శ్రీరాములు పేరు మార్పును వెంటనే ప్రభు త్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చు కోకుంటేపెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఆర్య వైశుల ఐక్యత వర్థిల్లాలి అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుకునూరు ఉన్నత పాఠశాలలో పరీక్ష అట్టల పంపిణీ

**సూర్య వేల్పూర్**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరులో ఎస్ .ఎస్. సి 2024-25 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు భాషోపాధ్యాయులు పతాని గంగాధర్ పరీక్ష అట్టలను తన సొంత డబ్బులతో కొని, 31 మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను సమర్ధవంతంగా ఎదుర్కొని ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టీ. హరిచరణ్ మాట్లాడుతూ పతాని గంగాధర్ యొక్క దాతృత్వ గుణం చాలా గొప్పదని,తమ పాఠశాల విద్యార్థులకు తన వంతుగా సహకారం అందించాలనే సదుద్దేశంతో పరీక్ష అట్టలను అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు అట్టలను పంపిచేసిన పతాని గంగాధర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వీ. శ్రీధర్ రావు, మల్కన్న,నాగరాజు, రవీందర్ ,అశోక్, చరణ్ దాస్, సురేష్ పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య రెంజల్**



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, బోధన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్ తెలిపారు. మండలంలోని బోర్గం గ్రామంలో మంగళవారం మంజూరైనటువంటి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సి సి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలు అన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల 8 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు నిధుల మంజూరు కోసం కృషి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ భూషణ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గుజ్జు సాయిరెడ్డి,సొసైటీ చైర్మన్ మొహినుద్దీన్, ఓబీసీ మండల అధ్యక్షులు లచ్చువార్ నితిన్, ఎఎంసి డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, బోర్గం గ్రామ అధ్యక్షులు చీరడి రవి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైని కిరణ్, నాయకులు సాయిలు, గంగాధర్, అబ్బోళ్ల శ్రీకాంత్, శివ, రాకేష్, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

## మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు వీడ్కోలు

**సూర్య వేల్పూర్**



ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే లో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థు లు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సభా ధ్యక్షులు వైద్య గణేష్, ముఖ్య అతిథి మాదర్ రాజన్న లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ పాల్గొని విద్యార్థులను తమ సూచనలు సలహాలు అందించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అన్నపూర్ణ ట్రస్టు నుండి మంచి పారిశోతకం అందిస్తానని ట్రస్ట్ చైర్మన్ రాజన్న తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు వారి వారి సభ్యత్వంలో పదవ తరగతిలో ఏ విధంగా పరీక్షలు రాయాలో విద్యార్థులకు ఉపదేశించారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ తమకు వీడ్కోలు వీడ్కోలు ఇస్తున్న 9వ తరగతి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు తమ అనుభవాలను తెలిపి తాము చేసిన పొరపాట్లను 9వ తరగతి విద్యార్థులు చేయకుండా వారు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తారని ఆశించారు. చాలామంది విద్యార్థులు తమ ఆటపాటల తో అలరించారు. ఈ కార్యక్రమంలో వీడిసి స్పీకర్, ఉపాధ్యాయులు కృష్ణవేణి గణేష్ మహేందర్ రత్నం శ్రావణ శ్రీ కవిత సురేష్ మరియు పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సి వి నరసింహారావు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్, బియ్యం పట్టివేత

**సూర్య - మోపాల్**



నిజమాబాద్ పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కొజ్జా కాలనిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యన్ని నిజమాబాద్ టాస్క్ పోర్స్ ఇంచార్జి ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టాస్క్ పోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మంగళవారం పట్టుకు న్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశలమేరకు టాస్క్ పోర్స్ సిబ్బంది తో దాడి చేయగా అక్రమంగా తరలిస్తున్న 75 క్వింటల్ల పీడీఎస్ బియ్యం లోడుతో వెళ్తున్న బొలెరో వహనాన్ని పోలీసులు స్వాధీనపర్చు కున్నారు. బియ్యం విలువ రూ. 2లక్షల 45వేలు ఉంటుందని, వీటిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఎచ్ఓ కు అప్పగించిన ట్లు టాస్క్ పోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ఒకే దేశము ఒకే ఎన్నిక నినాదంపై బిజెపి నాయకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణం పై బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజునకార్యశాల (వర్క్ షాప్ ) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధి కి ఆటంకం కలుగుతుందని, ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని , రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందని అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికల పై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, హెూమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందనీ, ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి



మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించ వచ్చు అని అంతే కాకుండా ఏ రాష్ట్రంలో అయినా రాజకీయ అనిశ్చితి వచ్చి ప్రభుత్వం కూలీ పోయిన, కేంద్ర ప్రభుత్వం సరియైన భలం లేక కూలిపోయిన మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించి తర్వాత యధావిధిగా అన్ని రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించవచ్చు అని సూచించారు.అని అంతే కాకుండా జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కాల పరిమితి నీ పెంచడమో తగ్గించడమో చేసి జమిలి ఎన్నికలు నిర్వహణ చేపట్టాలని కమిటీ సూచించిదని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయని కావున ఈ అంశం పై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాల లు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించా లని ఉద్దేశ్యంతో పార్టీ ఉందని ప్రతి బీజేపీ కార్యకర్త ఈ విషయంపై సమగ్ర సమాచారంతో ప్రజలకు, మీడియా మిత్రులకు, వివరించి ప్రతి పక్షాల కుట్రలను భగ్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి నాయకులుఆకుల భరత్ విపుల్ జాయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు అంకిత భావంతో పని చేసి అధికారుల మన్ననలు పొందాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి టౌన్

అంకిత భావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళ్ వారం తన ఛాంబర్ లో స్టాఫ్ నర్సులు, వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ లుగా కాంట్రాక్టు పద్ధతిన



నియామకపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం తో పాటు అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద కాంట్రాక్టు పద్ధతిన 26 మందికి , వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ గా ఒకరికి నియామకం పత్రాలు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య డా. చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ చలపతి లు పాల్గొన్నారు.

# లాఠీచార్జ్,అక్రమ అరెస్టులు సరికాదు..

సూర్య- నవీపేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అక్రమ అరెస్టులను ఖండిస్తూ పత్రిక మంగళవారం మండల కేంద్ర ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు నాయక్ వాడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయల ఎదుట అంగన్వాడీల 48 గంటలు మహా ధర్నాలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వారిపై అక్రమంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేసి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసమని. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల పర్యటన లో భాగంగా జిల్లాలో పర్యటించి ఏడవ గ్యారెంటీ గా ప్రజాస్వామ్యం ఉంటుందని చెప్పిన ప్రభుత్వం ఈ రోజు శ్రామిక మహిళల పైన ఉక్కు పాదం ఎందుకు మోపాల్సి వచ్చిందో చెప్పాలని ప్రభుత్వాన్ని, పోలీసులను నిలదీశారు. అరెస్టు చేసిన సిఐటియు నాయకులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ ను బే షరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేక అంజనేయులు, జి కిషన్, మంత గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్

సూర్య కామారెడ్డి టౌన్

కామారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడి టీచర్ల సమస్యలపై మహా ధర్నా నిర్వహిస్తున్న సమయంలో ఒకానొక సందర్భంలో తోపులాటలు జరిగినట్లు విశ్వాసనియ సమాచారం. ఇది గమనించిన పోలీసులు అప్రమత్తమయ్యారు. వాగ్వాదం చోటుచేసుకుంది స్వయంగా కలెక్టర్ గారికి ఇక్కడికి వచ్చి వినతిపత్రం తీసుకోవాలని తమ సమస్యలు వివరిస్తామని పట్టుబట్టడంతో అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్ గారు స్వయంగా కార్యకర్తల దగ్గరికి రావడం జరిగింది సమస్యలు విన్న ఆయన జిల్లా పరిధిలో మా పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది మిగతా సమస్యలు మిగతా డిమాండ్లన్నింటినీ ప్రభుత్వానికి తెలియ జెసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గన్నాను విరమించుకోవడం జరిగింది అంతే ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు కల్పన బాబాయ్ సిఐటి నాయకులు రాజనర్సు లక్ష్మి ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ అజయ్ 1000 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

సూర్య,లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని పలు కాలనీలో మంగళవారం సిసి రోడ్లు పనులు ప్రారంభించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారగౌడ్ తెలిపారు.ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల కేంద్రంలోని మత్తడి కిందిపల్లి కాలనీలో,బీసీ కాలనీలో 55 లక్షల రూపాయలతో వ్యయంతో సిసి రోడ్ పనులు చేపట్టారు.దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,దూరిశెట్టి అశోక్,ఏదుల్ కాంగ్రెస్ నాయకులు నాయకులు షాదుల్లా,కాసిం,కిరణ్, సాయిలు,మునీర్,నారాయణ,గంగారం, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కాలమానిని ఆవిష్కరణ

సూర్య వేల్పూర్

వేల్పూర్ తాసిల్దార్ కార్యాల యంలో రెవెన్యూ కాలమానిని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంతోష్ సిబ్బంది ఆవిష్కరణ చేశారు ఇట్టి కాలమానిని సిబ్బంది విధుల



నిర్వహణ కొరకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ స్వాతి, జూనియర్ అసిస్టెంట్ మహేష్, ధరణి ఆపరేటర్, రెవెన్యూ ఆపరేటర్ శేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

సూర్య రెంజల్

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలంటూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు విట్టల్ రావు అన్నారు. రెంజల్ మండల ంలోని కందకుర్తి ఉర్దూ



మీడియం పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్ల, పెన్నులు సామాగ్రిని అందజేశారు. పాఠశాల చదువుతున్నటువంటి 10వ తరగతి 34 మంది విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, ఆర్యవైశ్య మహాసభ నిర్వాహకులు నరేందర్, పాఠశాలకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో మొరం రోడ్ల నిర్మాణం

సూర్య రెంజల్

రైతులు పంట పొలాలకు వెళ్లే దారిలో గుంతలమయంతో ఇబ్బందులు గురవుతున్నారని స్థానిక ఎమ్మెల్యే, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు సమస్యను తెలప డంతో



స్పందించిన ఎమ్మెల్యే చొరవతో మొరం రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గయాసోద్దీన్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామం నుండి పంటపొలాలకు వెళ్లే రోడ్లకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల రెండు లక్షల రూపాయలతో మొరం రోడ్లు వేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే రైతుల సంక్షేమం కోసమే నిధులు కేటాయించడం జరిగిందని, ఎమ్మెల్యేకు రైతులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ నాయకులు అజుమత్ బేగ్, పురుకానోద్దీన్, సిరాజ్ బేగ్, అవేస్ బేగ్, అశ్రు, సురేష్, శ్రీనివాస్, మాధవ్ రావు, రైతులు తదితరులు ఉన్నారు.

# మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య వేల్పూర్

వేల్పూర్ మండల కేంద్రంలోని గత వారం రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రంలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న తరుణంలో గత 30 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ పై పోరాడి సాధించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఈరోజు పాలాభిషేకాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో మాదిగ ఉపకులాల రిజర్వేషన్ శాతాన్ని 9 నుండి 11 శాతానికి పెంచవలసిందిగా కోరుతూ నిరాహారక దీక్ష చేస్తున్న తరుణంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లులో 9 శాతాన్ని బిల్లును ఆమోదం తెలపడం సంతోషదా యక విషయమని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ఎస్పి కోఆర్డినేటర్ వెంకటయ్య స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్, వేల్పూర్ మండల అధ్యక్షుడు శివరాజ్, మండల ప్రధాన కార్యదర్శి భక్తుల ప్రశాంత్, ప్రచార కార్యదర్శి సుమన్, భాస్కర్, గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సత్తపల్లి రాహుల్, మాదిగ సంఘ సభ్యులు వివిధ గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు - బాలికల రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 125 మందికి మంజూరు కాగా, వారిలో 25 మంది ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని



అధికారులు తెలిపారు. మిగితా లబ్ధిదారులు కూడా సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో నిర్మాణ పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఎడపల్లి లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను సందర్శించి బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. కొత్త బియ్యం కావడం వల్ల వండిన అన్నం మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, నాణ్యమైన బియ్యం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా, విద్యార్థినులకు మాంసాహారంతో కూడిన భోజనం అందించాల్సినపుడు చికెన్ కు బదులుగా మటన్ పెడుతున్నామని ప్రిన్సిపాల్ గంగాశంకర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## ఎట్టకేలకు తీరిన లోవోల్టేజీ సమస్య

**సూర్య మోర్తాడ్**

గత కొంతకాలంగా లోవోల్టేజి తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలకు నేటితో లోవోల్టేజీ సమస్య తీరింది. ఎట్టకేలకు లో వోల్టేజ్ సమస్య తీరడంతో బస్టాండ్ పరిధిలో గల వ్యాపారస్తులు ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని బస్టాండ్ పరిధిలో లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. లోవోల్టేజి సమస్యను తీర్చడానికి విద్యుత్ శాఖ అధికారులు శతవిధాల ప్రయత్నాలు చేశారు. అనుకున్న సమయానికి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు కాకపోవడం వల్ల లోవోల్టేజ్ సమస్య అలాగే ఉండిపోయింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో విద్యుత్తు సమస్యలు ఎదుర్కొన్నారు. కొంతకాలంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ 160 కె.వి ఉండేది. దీనికి తోడు ప్రస్తుతం 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ను బిగించడంతో పూర్తిస్థాయిలో లోవోల్టేజి సమస్య తీరినట్లు అయింది. గతంలో కొద్దిపాటి లోడ్ ట్రాన్స్ఫార్మర్ పై పడగానే ట్రాన్స్ఫార్మర్ వద్ద సాంకేతిక లోపాలు తలెత్తేవి. ప్రస్తుతం అలాంటి సమస్యలు తీరినట్లు అయిందని, విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఈ రాజేశ్వర్, ఏడి వినోద్, ఏఈ రమేష్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పొల్కంపేట్ గ్రామంలోని బిసి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవం విద్యార్థులు జరుపుకున్నామన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులై కిందిస్థాయి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా బాను దీపక్,ఉపాధ్యాయులుగా అక్షయ,కీర్తన,ఆర్ట్ టీచర్ మనుశ్రీ,డాన్స్ టీచర్ గా పృత్విక, పిఈటిగా అభిరామ్ గౌడ్,అటెండర్ ఎల్లయ్యలు మంచి ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల రాములు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడం కోసమే స్వయంపాలన దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు.



## సత్యనారాయణ స్వామి ఐదో వార్షికోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో ఐదవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామన్నపేట గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ గుడి వద్ద ప్రతి ఏడాది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు సత్యనారాయణ స్వామి కళ్యాణం, యాగం, కలశపూజ, నిర్వహించి భక్తులు సాంస్కృతి కార్యక్రమాన్ని భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి గుడి మన చుట్టుపక్కల ఎక్కడా లేదని మన రామన్నపేట గ్రామంలో ఉండటం మన అదృష్టవంతులమని ప్రతిఏటా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి అందరికీ శుభాశీస్సులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండల కేంద్రంలో మంగళవారం గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మకు ఘనంగా బోనాలు తీసారు.ప్రతి సంవత్సరం మార్చి నెలలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ కు బోనాలు తీయడం ఆనవాయితీ అందులో బాగానే గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద పంచామృతం,అభిషేకం కార్యక్రమాన్ని వేద పండితుల మధ్య నిర్వహించారు.అనంతరం రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సాయంత్రం ఇంటికొో బోనం అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.ఆలయం వరకు బోనాల ఊరేగింపు కొనసాగింది.ఆలయం చుట్టూ ఐదుసార్లు ప్రదర్శన నిర్వహించి అమ్మవారి ముందు బోనాలను పెట్టి మొక్కులు తీర్చుకొని పిల్ల పాపలను సల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు, యువకులు,మహిళలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగంపేట్ తహసిల్దార్ గా సురేష్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల తహసిల్దార్ గా సురేష్ నియమితులయ్యారు.సురేష్ ఇంతకు ముందు బిచ్కుంద మండలం తహసీల్దార్ గా విధులు నిర్వహించి లింగంపేట్ మండలానికి బదిలీపై వచ్చారు.లింగంపేట్ మండలం తహసీల్దార్ గా పనిచేసిన నరేందర్ గౌడ్ పిట్లం మండలానికి బదిలీ అయ్యారు.



## వెంకంపల్లి లో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని వెంకంపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను తాండూరు సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో గ్రామాలలో ఏడాది కాలంలోనే పలు అభివృద్ధి. సంక్షేమ పథకాలను పూర్తి చేస్తున్నామని, త్వరలోనే గ్రామాభివృద్ధి కి ఇంకా కొన్ని పనులు ప్రారంభిస్తామని అన్నారు. నూతన సిసి రోడ్ల నిర్మాణం కోసం 15 లక్షల నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీర్ రెడ్డి, పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పలు గ్రామాల్లో గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.మంగళవారం పరుమల్ల, మాలపాటి,శెట్పల్లి సంగారెడ్డి,గ్రామంలో కూలీలు చేపడుతున్న ఉపాధి పనులు నర్సరీలను పర్యవేక్షించారు.ఎండలు తీవ్రం కావడంతో నర్సరీలో మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన క్షేత్ర సహాయకులకు సూచించారు.కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట ఏపిఓ నరేందర్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు,కూలీలు ఉన్నారు.

## రామాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య రెంజల్**

మండలంలోని సాటాపూర్ గ్రామంలో రామాలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా గ్రామానికి చెందిన చిన్నోళ్ల రాకేష్ విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు లచ్చవార్ నితిన్ తెలిపారు. మంగళవారం రామాలయ నిర్మాణం ఏర్పాటులో భాగంగా మరియు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సందర్భంగా వివిధ గ్రామాల లోని పెద్దలు, నాయకులకు, ప్రజాప్రతినిధులను కలిసి విరాళాలను సేకరించి, ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాకేష్ తనవంతు సహకారంగా ఆలయానికి కావాల్సినటువంటి వస్తు సామాగ్రిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి, ఆలయ కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడికి బానిసై ఆత్మహత్య...

**సూర్య- నవీపేట్**

దర్యాపు చెందిన పుల్లింటి జ్యోతిష్ రావు (41) సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దర్యాపు చెందిన పుల్లింటి జ్యోతిష్ రావు సోమవారం రాత్రి మద్యానికి బానిసై మద్యం మత్తులో భార్య పిల్లలతో గొడవపడి ఇంట్లో నుంచి తరిమేసి గడియ పెట్టుకొని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.